చురకలు
19వ వసంతంలోకి
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 25 జూన్ 2025
పేజీలు : 8

## గాయత్రి బ్యాంకు వారి ఇన్సూరెన్స్ చెక్కును అందించిన ఎమ్మెల్యే



చురుకలు ప్రతినిధి, మెట్ పల్లి జూన్ 24: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాయత్రి బ్యాంకు మెట్ పల్లి ఖాతాదారులు వేంపేట గ్రామానికి చెందిన కల్లెడ నర్సయ్య గారు కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా గాయత్రి బ్యాంకు ప్రతి ఖాతాదారులకు గాయత్రి నిర్భయ సేవింగ్ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయం అందించగా.. ఈ రోజు కల్లెడ నర్సయ్య కి సంబంధించిన ఇన్సూరెన్స్ ఒక లక్ష రూపాయల చెక్కును నామిని అయినా అతని భార్య కల్లెడ దేవమ్మ కి కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గాయత్రి బ్యాంకు నిర్భయ సేవింగ్ ఇన్సూరెన్స్ ఉండడం వల్ల ప్రతీ ఖాతాదారులకు ప్రమాదవశాత్తు జరిగే ప్రమాదాలకు ఇది వర్తింపచేయడం చాలా మంచి పాలసీ అని అన్నారు.ఇటువంటి సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శివకుమార్,ఫీల్డ్ ఆఫీసర్ మధు,అరుణ్ తదితరుల్లున్నారు.

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన

## ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 24: హుస్నాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలకు కోర్సుల కేటాయించినందుకు శాతవాహన విశ్వవిద్యాల యంలో లా కోర్సులను ప్రవేశపెట్టినందుకు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృషిచేసిన రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి, ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాభి వృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చాలా అభినందనీయమని మరియు ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శనీయమని చెప్ప డంలో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" విద్యాసంస్థల అధినేత వియన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మంత్రివర్గంలో తనకంటూ ప్రత్యే కతను చాటుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి నాందిగా ఎన్నో విశిష్టమైన సేవలను అందిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న గౌరవ రవాణ బీసీ సంక్షేమ మంత్రి ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ లో ప్రతిపాదిత ఇంజనీరింగ్ కళాశాలలో కోర్సులు కేటాయింపుకై అహర్నిశలు కృషిచేసి కోర్సుల అమలును పరచడానికి ప్రణాళికలు రూపొందించడం హర్షించదగ్గ విషయమని తెలుపుతూ అదే విధంగా కరీంనగర్ లో ఉన్న ప్రతిష్టాత్మక శాతవాహన యూనివర్సిటీకి సైతం లా కోర్సులను ప్రవేశపెట్టడానికి వారు చేసిన కృషి ముఖ్యమంత్రి -2లో

## ఉత్తమ సేవలందిస్తే ప్రజల్లో గుర్తింపు



- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- బదిలీపై వెళుతున్న అదనపు ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 24 : ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలం దిస్తే ప్రజల్లో గుర్తింపు ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బదిలీల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కు బదిలీ పై వెళ్తున్న జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ భీమ్ రావును మంగళవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువాతో సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అదనపు ఎస్పీగా పనిచేసిన భీమ్ రావు సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారనే దానికి భీమ్ రావు ఒక నిదర్శనమన్నారు. జిల్లాలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలు, ఇతర గ్రూప్- 1,2,3,4, ఇతర -2లో

### గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై

# అసెంబ్లీ వేదికగా చర్చ





చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ -24: గోదావరి, కృష్ణ నది జలాల వినియోగం పై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి దుర్శెడ్ రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ పమేల సత్పతి హాజరయ్యారు.సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రైతు విజయోత్సవ సభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,శాసన మండలి చైర్ పర్సన్ సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ కె. రామ కృష్ణా రావు లతో కలిసి పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, 70 లక్షల పైగా రైతులకు కోటి 49 లక్షల పైగా ఎకరాలకు ప్రభుత్వం 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసిన నేపథ్యంలో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పిటీసీ స్థాయి నుంచి నేడు ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన తనకు ప్రతి ప్రజలు అండగా నిలిచిన తెలంగాణ రైతాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూమికోసం భుక్తి కోసం రైతాంగ పోరాటాలు జరిగాయని, ఆదిలాబాద్ లో గోండు బిడ్డ లు కొమురం భీమ్ జల్ ,జంగల్, జమీన్ నినాదాలతో అశువులు బాసారని అన్నారు. భూమి చుట్టూ మన జీవితం ముడిపడి ఉందని అన్నారు. వ్యవసాయం దండగ పరిస్థితి నుంచి వ్యవసాయం పండుగ చేయాలని సోనియాగాంధీ ఆశీర్వాదంతో గతంలో డాక్టర్ వైయస్సార్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు పెండింగ్ విద్యుత్ బకాయిలను రద్దు చేసిందని అన్నారు. సోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏర్పాటు చేసిన నేటి ప్రజా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత రైతాంగం మాత్రమేనని అన్నారు. రైతులు, మహిళలు, తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులే తమ ప్రాధాన్యత అని అన్నారు. గత పెండింగ్ పెట్టిన 7 వేల 625 కోట్ల రైతు భరోసా బకాయిలను ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల కాలంలోనే చెల్లించామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 35 వేల పైగా రైతులకు 20 వేల 617 కోట్ల రూపాయలు ఖాతాలలో జమ చేసి రెండు లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు రైతులను రుణాలు నుంచి విముక్తి చేశామని అన్నారు.కొనుగోలు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని గత పాలకులు బాధ్యతలు నుంచి తప్పుకుంటే, ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర పై కొనుగోలు చేయడమే కాకుండా సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అందించిన భరోసా మేరకు తెలంగాణ రైతాంగం వరి పండించడంలో పంజాబ్ హర్యానా రాష్ట్రాలను దాటిందని, 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను పండించిందని, గతంలో తాళ్ల పేరుతో రైతులకు 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని, నేడు ఆ దోపిడి తమ ప్రభుత్వం పూర్తిగా నిలువరించిందని, రైతులకు మద్దతు ధర 48 గంటల్లో జమ చేస్తున్నామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని గత పాలకులు 8 లక్షల 19 వేల కోట్ల అప్పుల పాలు చేశారని అన్నారు. రైతుల పేరుతో గత పాలకులు వేల కోట్ల రూపాయల అక్రమంగా సంపాదించారని, వారి హయాంలో రాష్ట్రం దివాళా చేసిందని సీఎం విమర్శించారు. గతంలో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసి వేసారని, విద్యార్థులకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నోటిఫికేషన్ వాయిదా వేయాలని నిరుద్యోగ యువత ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని , మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. 18 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి లక్షా 4 వేల కోట్ల కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని, దీనిపై చర్చకు ప్రతిపక్షాలు సిద్ధం కావాలని సీఎం సవాల్ విసిరారు. గత పాలకులు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్ల రూపాయలను దోపిడి చేస్తే తాము ఆ డబ్బును పది మందికి ఉపయోగపడేలా వ్యవసాయం చేసే రైతుల కోసం ఖర్చు చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం క్రింద క్యాంటీన్, పెట్రోల్ బంక్, రైస్ మిల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి, ఆర్టీసీ సంస్థలో అద్దె బస్సులు వంటి అనేక వినూత్న వ్యాపారాలను మహిళలతో -2లో

# సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డికి అశ్రునివాళి

**-టిడబ్ల్యూజెఫ్ హనుమకొండ జిల్లా కమిటీ**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జూన్ 24 :** ఈనాడు దినపత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ దత్తు రెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) హనుమకొండ జిల్లా శాఖ పేర్కొంది. దత్తు రెడ్డి మరణం జర్నలిస్ట్ సోదరులకు తీరని లోటు అని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ అన్నారు.హైదరాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్న దత్తురెడ్డి మరణం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచిందని తెలిపారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న జర్నలిస్టు దత్తు రెడ్డి మరణం చాలా బాధకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, దత్తురెడ్డి హఠాత్ మరణం తీరని లోటుగా భావిస్తూ టిడబ్ల్యూజెఎఫ్ శ్రద్ధాంజలి ఘటిస్తుందని పేర్కొన్నారు.

# రైతుల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

**-వీణవంక మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలాభిషేకం**



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 24 :** వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంచారు. వారు మాట్లాడుతూ.. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయల విడుదల చేసి రైతులకు రైతు భరోసా ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కుతుందని అన్నారు.రైతులను రుణమాఫీ తో పాటు రైతు భరోసా 200 యూనిట్ల కరెంటు తదితర పథకాలు అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి మండల రైతులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, కర్ర భగవాన్ రెడ్డి ,గంగాడి రాజిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాదాసి సునీల్,సతీష్, ఇల్లందకుంట దేవస్థానం ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వోరం శ్రీనివాస్, మోటం శ్రీనివాస్, శ్రీ పాల్ రెడ్డి,ఏల మధుసూదన్, జగన్ రెడ్డి, గాజుల శ్రీనివాస్ , రాస పెల్లి సంపత్, కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన...

**మొదటి పేజీ తరువాయి...**ప్రత్యేక చొరవను అభినందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని మరియు విద్యా సంస్థల పటిష్ట పరచడానికి నిధులు కేటాయించడం జరుగుతుందని వారు తెలిపిన విషయం విదితమే మరి ఇచ్చిన మాట ప్రకారం నేడు సాకారం చేయడం చాలా అభినందనీయమని తెలుపుతూ ఈ విధంగా విద్యారంగా అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ ముందంజలో ఉంటామని మరియు ముఖ్యమంత్రి అనుసరిస్తున్న పలు విద్యావిధానాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆశాభావం వ్యక్తం చేసారు.

# ఉత్తమ సేవలందిస్తే ప్రజల్లో గుర్తింపు

**మొదటి పేజీ తరువాయి...**పోటీ పరీక్షల్లో నిర్వహణలో పోలీస్ శాఖ తరపున చేయవలసిన భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా విజయవంతంగా నిర్వహించడానికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని ఎక్కడ విధులు నిర్వహించిన అంకిత భావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం అదనపు ఎస్పీ భీమ్ రావు మాట్లాడుతూ జిల్లా లో సుమారు 22 నెలల పాటు నిర్వర్తించిన విధులు సంతృప్తి నిచ్చాయని పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారం మరువలేనిదన్నారు. సమర్థవంతంగా పనిచేసి మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు రఘు చందర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,కరుణాకర్, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి, కృష్ణ నది జలాల వినియోగంపై...

**మొదటి పేజీ తరువాయి....** ప్రారంభిస్తున్నామని అన్నారు. అంబానీ ఆదానీలకు పోటీగా మహిళా సంఘాల చే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు తయారు చేసామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించామని, హైదరాబాదులో శిల్పారామం దగ్గర నాలుగు ఎకరాల స్థలం కేటాయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తి చేసే వస్తువులు అమ్మకానికి షాపులు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చేతిలో పెట్టామని, ఏక రూప దుస్తులను మహిళా సంఘాలతో కుట్టిస్తున్నామని, పాఠశాలలకు అవసరమైన పనులు కూరగాయలు ఇతర సామాగ్రి సరఫరా బాధితులను కూడా మహిళలకు అప్పగించినట్లు సీఎం తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో కృష్ణా, గోదావరి నదుల పై ఎటువంటి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని సీఎం విమర్శించారు. సీతారామ ఎత్తిపోతల పథకం, దేవాదుల, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి, బీమా, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదని అన్నారు.గోదావరి, కృష్ణా నది జలాల పై చర్చకు ప్రతిపక్ష నాయకులు ముందుకు రావాలని, అసెంబ్లీలో చర్చకు స్పీకర్ కు లేఖ రాస్తే వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి అసెంబ్లీ ను సమావేశ పరుస్తారని అన్నారు. 2016 లో గోదావరి నది బనకచర్ల ప్రాజెక్టు అంకురార్పణ పడితే నేడు తమను విమర్శించడం పద్ధతి కాదని అన్నారు. రైతు ను రాజు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను 70 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన గొప్ప కార్యక్రమాన్ని అన్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించాలని మద్దతు ధర , బ్యాంకుల ద్వారా ప్రయార్టీ సెక్టార్ క్రింద రైతులకు రుణాలు పంపిణీ చేయడం, హరిత విప్లవం వంటి అనేక కార్యక్రమాలను స్వాతంత్రం వచ్చిన తర్వాత తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని, రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. గత పాలకులు రైతులకు అందించే డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ, మద్దతు ధర, బోనస్, వడ్డీ లేని రుణాలు, పంట నష్టపరిహారం వంటి అనేక సంక్షేమ పథకాలను రద్దు చేసి కేవలం అరకొర రైతు బంధు కార్యక్రమం నిర్వహించిందని, తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేస్తూనే మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపట్టిందని అన్నారు. లివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన పథకాలను ఇతర రాష్ట్రాల పాలకులు పరిశీలిస్తున్నారని మంత్రి తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని రాజీవ్ గాంధీ సూచనల మేరకు ఉత్తమ పాలన సాగుతుందని అన్నారు. రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలంగాణ రైతాంగం చేసుకుంటున్న సంబరాలలో తాము భాగస్వామ్యం అవుతున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు తెలంగాణ రాష్ట్రంలో 21 వేల కోట్ల రూపాయల ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణ మాఫీ పూర్తి చేశామని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి డిమాండ్ చేశారు. గతంలో మన్మోహన్ సింగ్ హయాంలో రుణమాఫీ జరిగిందని, అనంతరం సీఎం రేవంత్ హయాంలో రుణమాఫీ జరిగిందని అన్నారు. పంట కాలానికి పెట్టుబడి సహాయం అందించాలనే లక్ష్యంతో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, దీనికి సహకరించిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్సో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల సంక్షేమమే
# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 24:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని తహసీల్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుభరోసా నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్రావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలసి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులను రుణవిముక్తులను చేయడానికి రూ.21 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. వర్షకాలం పంట సహాయంగా గత 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ శంకర్, గాజెంగి నందయ్య, కొత్త మోహన్, మన్సూర్, నేహల్, కల్లెపెల్లి దుర్గయ్య, నక్క జీవన్, గాజుల రాజేందర్, రమేష్ రావు, భీరం రాజేష్, రఘువీర్, అద్నాన్, కమల్, నాగేంద్ర, సావన్, ఇర్ఫాన్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 24:** రాయికల్ పట్టణానికి 15కోట్ల నిధులు మంజూరు అయ్యాయని పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 19 లక్షల 60 వేలు,71 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 71 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా తో పేద సన్నకారు రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యాయని,సన్న బియ్యం పంపిణీ తో నిజమైన ఆహార భద్రత ప్రజలకు సమకూరిందన్నారు.నూతన రేషన్ కార్డుల మంజూరు తో పేదల కళ్లలో ఆనందం,ఉచిత కరెంట్ తో పేదలకు ఆర్థిక భారం తగ్గింది అన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,నాయకులు గన్నె రాజిరెడ్డి,రవీందర్ రావు,పడిగేల రవీందర్ రెడ్డి,కోల శ్రీనివాస్, అనుపురం శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్,తిరుపతి గౌడ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్( 24):** అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజికవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇబ్రహింపట్నం ఎంపీడీ వో సాంబరి చంద్ర శేఖర్ అధ్యక్షతన మండల అధికారులతో సాధారణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు. పలుశాఖల అధికారులతో పలు అంశాలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాటా




ల్డుతూ వర్షకాలం దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని, కొన్ని గ్రామల్లో గత వర్షాలకు తెగిపోయిన చెరువు కట్టల మరమ్మత్తులు ఇప్పటికీ చేయలేదని, ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, రాబోయే వర్షాకాలం కు ముందు వాటిని పూర్తి చేయాలని, ఇరిగేషన్ మంత్రి మాట కూడా అధికారులు వినడం లేదని, రైతులను దృష్టిలో ఉంచుకొని చెరువుల మరమ్మత్తు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను సుచించారు. నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు నిజాయితీగా పనిచేయాలన్నారు.

# ప్రజలను ఇబ్బంది పెడితే చర్యలే : మున్సిపల్ కమిషనర్

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జూన్ 24 :** మున్సిపల్‌కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో రోడ్లపై అడ్వటైజ్మెంట్ బోర్డ్స్, అరటిపండ్ల బండ్లు,కూరగాయల వ్యాపారులు రోడ్డుపైకి వచ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు చేస్తున్నందున కూరగాయల వ్యాపారం చేసుకునే వాళ్లను అరటిపండ్ల బండ్లను షాపుల ముందర బయటపెట్టినటువంటి సామాన్లు తీసివేసి లోపలికి జరపడం జరిగింది.కమిషనర్ మాట్లాడుతూ ఫుట్ పాత్లను ఆక్రమించుకొని కూరగాయల వ్యాపారులు, అరటిపండ్ల బండ్లు, షాపుల ముందర షాపు యజమానులు బయట సామాను పెట్టి రోడ్లపైకి వచ్చి



ప్రజలు రాకపోకులకు ఇబ్బంది చేస్తున్నందున కఠిన చర్యలు తప్పవని తెలిపినారు షాప్ యజమానులు మున్సిపల్ కు సంబంధించిన ఫుట్ పాతులపై కొందరు షాప్ యజమానులు చిన్న వ్యాపారులకు షాపు ముందర స్థలం వాడుకొనుటకు కిరాయి వసూలు చేస్తున్నారని నా దృష్టికి వచ్చినది ఆ చిన్న వ్యాపారులు రోడ్డుపైకి వచ్చి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు చేస్తున్నందున వాటిని గుర్తించి షాపులను తొలగించడం జరుగుతుందని తెలిపారు రోడ్లపై వ్యాపారం చేసుకునే అరటిపళ్ళ బండ్లు జ్యూస్ బండ్లు పానీ పూరి బండ్లు కూరగాయల వ్యాపారం చేసుకునే వ్యాపారులు రోడ్లపై పెట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బంది చేసినచో కఠిన చర్యలు తప్పవని తెలిపినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ముజీబ్ పున్నంనాయక్ అశోక్ నరేష్ చంద్రశేఖర్ ప్రశాంత్ మహిపాల్ హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు పి సి రమేష్ పాల్గొన్నారు.

# స్వగ్రామం చేరిన వలస జీవి మృతదేహం

**-జూన్ 4న సౌదీ అరేబియా గల్ఫ్ దేశంలో మృతి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన సాధుల అశోక్ (35) అనే యువకుడి మృతదేహం మంగళవారం స్వగ్రామమైన కు చేరుకుంది.అశోక్ గల్ఫ్ దేశం లో పనులు చేస్తున్న





క్రమంలో గుండెలో నొప్పిగా ఉందని చెప్పి వెంటనే కుప్పకూలిపోయి అక్కడే మరణించాడు. ఈ విషాదకరమైన వార్త కుటుంబ సభ్యులకు తెలవడంతో గత 20 రోజులుగా విలపిస్తు ఉన్నారు. మృతదేహం స్వగ్రామం రావడంతో కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య గంగనర్సు కూతుర్లు అక్షిత 14,దీక్షిత 12లు ఉన్నారు.ప్రభుత్వం గల్ఫ్ లో మృతి చెందిన అశోక్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతు భరోసా నిధుల విడుదల సంబరాలు

**-ఇబ్రహీంపట్నం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్**

**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూన్ (24) :** తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పింది చెప్పినట్లుగా రైతు భరోసా నిధులు విడుదల చేయటం పట్ల ఇబ్రహీంపట్నం మండల నాయకులు మండల కేంద్రంలోని రైతు వేదికలో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మీడియా



కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ద్వారా వచ్చిన సందేశాన్ని వీక్షించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇప్పటి కీ గత ఏడు రోజుల్లో మొత్తం 67.01 లక్షల మంది రైతులకు రూ.8,284.66 కోట్లు జమ కాగ మిగిలిన రైతులకు నేడు నిధులు జమ చేయనున్న ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా



ప్రకటించింది. రైతు విజయోత్సవ కార్యక్రమం లో వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి ,మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్, మాజీ ఉపసర్పంచ్ నల్ల రామరాజు, మార్కెట్ డైరెక్టర్ గణేష్, ఎఇఓ లు వినోద్ మరియు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 24 :** పట్టణంలోని 25వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మధులత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం, పట్టణ ప్రధాన కార్యదర్శి 25వ వార్డు ఇన్చార్జి రాంప్రసాద్, మాజీ కౌన్సిలర్ మరి సహదేవ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎండీ.ముదస్సార్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకునికి ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆలిశెట్టి మోహన్ ఇటీవల శాస్త్ర చికిత్స జరగగా మంగళ వారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మోహన్ పరామర్శించి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సుచనలు అందజేశారు.ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ నోము లక్ష్మారెడ్డి ,కంఠం రమేష్ , జాజల జగన్ రావు,మాజీ కోఆప్షన్ సభ్యులు ఏలేటి చిన్నారెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు జెడి సుమన్,పుప్పాల నర్సయ్య తదితరులు ఉన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు




**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూన్ 24 :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు మున్సిపల్ కమిషనర్ శ్రీ టిమోహన్ప్రజా మరుగుదొడ్లను శుభ్రం చేయించారు కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని జనం తిరిగే ప్రదేశాల్లో ప్రజా మరుగుదొడ్లు నిర్మించడంజరిగిందని మరుగుదొడ్లను శుభ్రం చేయించడం జరుగుతుందని ప్రజలు ప్రజా మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు పట్టణంలో బహిరంగంగా మలమూత్ర విసర్జన నిషేధమని తెలిపారు ప్రజా మరుగుదొడ్లు నిర్వహించేవారు ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నరేష్ అశోక్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు చేస్తే కఠిన చర్యలు

**-మెట్‌పల్లి మునిసిపాలిటీ**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూన్ 24 :** ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్ & తహసీల్దార్ మరియు మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా రోడ్డుపై నిర్మించిన నిర్మాణమును ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సభ్యులచే తొలగించడం జరిగినది. ఇందులో భాగంగా పట్టణంలోని 4వ వార్డ్ లో రోడ్డును ఆక్రమించి ర్యాంప్ నిర్మాణం చేసినారని ఏ. వేణుగోపాల్ గౌరవ హై కోర్ట్, హైదరాబాద్ ని ఆశ్రయించగా అందుకు గాను నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకోవలసిందిగా గౌరవ హై కోర్ట్ ఉత్తర్వులు జారీ చేసినందున అట్టి ఉత్తర్వుల మేరకు ఈరోజు 4వ వార్డ్ లో డి. నరేందర్ గౌడ్ రోడ్ పై నిర్మించిన నిర్మాణంపై తగు చర్యలు తీసుకొని తొలగించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ టి పి ఎస్ అశోక్, టి పి బి ఓ లు రాజేష్, యమున, ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ సభ్యులు రెవెన్యూ శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తోటి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

**-మెట్‌పల్లి పెయింటర్స్ అండ్ పి ఓ పీ వర్కర్స్ యూనియన్**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 24 :** పట్టణంలోని 9వ వార్డుకు చెందిన మహమ్మద్ సమీ అను పెయింటర్ ఇటీవల ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో చనిపోగా మెట్ పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుని కుటుంబానికి సహాయంగా సంఘ అధ్యక్షుడు ఏశమేని గణేష్ ఆధ్వర్యంలో సంగసభ్యులతో కలిసి చనిపోయిన కార్మికుడు సమీ భార్యకు పదివేల రూపాయలను నగదు రూపంలో సహాయం అందించారుఈ సందర్భంగా సమీ కొడుకు షాకిర్ మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా నిలబడి సహాయం చేసినందుకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్,క్యాషియర్ మాతంగి శ్రవణ్, చిట్యాల శ్యామ్,కనుక లక్ష్మణ్, రేవాళ్ళ రాజన్న మద్దూరిశ్యామ్ సంగసభ్యులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీరస్తున్న మంత్రి అడ్లూరి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 24 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని గ్రామాల్లోని కాలనీల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బోర్లు వేయిస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తూ అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యస్వంతరావుపేట్, గంగాపూర్ గ్రామాలలో నీటి సమస్య వున్న ప్రాంతాలలో బోర్లు వేపించగలరని స్థానిక ప్రజలు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించగా వెంటనే స్పందించి బోర్ వేపియడం జరిగింది. ఈ సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ బోర్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు మంత్రికీ కృత్షతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో సిరికొండ మాజీ సర్పంచ్ గాలిపెల్లి రాయమల్లు, యస్వంతరావుపేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఉరుమట్ల సంతోష్, గంగాపూర్ గ్రామ అధ్యక్షులు అడ్డగట్ల సుభాష్,రెంటం శ్రీధర్,బండారి మహేష్, గుర్రపు తిరుపతి, కమ్మరి గంగన్న, గోలి రాజన్న, శిరవేణి పెద్ద నరసయ్య, మామిడాల శ్రీనివాస్, గుర్రపు రమేష్, గోళం రాజేందర్,దాసరి శంకరయ్య, సాకలి ప్రకాష్, గోలి తిరుపతి, కట్ట శ్రీనివాస్,చిన్న కట్ట తిరుపతి, కట్ట గంగారెడ్డి, ఓరుపుల లచ్చన్న, గరిస దుబ్బరాజం,ఓడ్డేపల్లి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుని కూతురు రిసెప్షన్

**-నూతన వధూవరులకు శుభాకాంక్షలు అందజేసిన ప్రముఖులు**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జూన్, 24 :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా చిన్న కుమార్తె వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కరీంనగర్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయ వాది కీర్తిశేషులు గులాం రబ్బాని కుమారుడైన అఫ్రోజ్ యస్దానితో లాయక్ పాషా కుమార్తె వివాహం ఘనంగా జరిగింది. పెళ్లి తర్వాత ఆనవాయితీగా నిర్వహించే రిసెప్షన్ (వలీమా) వేడుకలు సైతం ఘనంగా జరిగాయి. కరీంనగర్ పట్టణంలోని ఐబీఏ గార్డెన్స్ లో జరిగిన రిసెప్షన్ వేడుకలకు మాజీ శాసనసభ్యులు సుంక రవి శంకర్,జిల్లా వైద్యాధికారి మహేష్ రావులతోపాటు పెద్ద సంఖ్యలో న్యాయవాదులు,జర్నలిస్టులు, వైద్యులు, పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. రిసెప్షన్ పార్టీలో పెళ్లి కుమారుడు అఫ్రోజ్ యస్దాని మహమ్మద్ కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులకు ముబారక్ తెలిపారు.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 24 :** మత్తు పదార్థాలకు దూరం గా ఉండాలని జగిత్యాల టౌన్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కర్ణాకర్ అన్నారు ఈనెల జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి సిగరెట్లు ఆల్కహాల్ పదార్థాలకు ఎంతమంది ప్రోత్సహించిన అలవాటు కాకూడదని వారన్నారు. గంజాయి నిలువలను గుర్తించినచో 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయండన్నారు. మత్తు పదార్థాలకు తల్లిదండ్రులు అలవాటు పడితే వారిని విద్యార్థులు మాన్పించాలని వారన్నారు మత్తు పదార్థాల ద్వారా ముందు మెదడు నరాల వ్యవస్థ దెబ్బతింటుందని దానిద్వారా మన ఆరోగ్యం పాడవుతుందని వారన్నారు విద్యార్థులు పాఠశాలలో జరిగే ప్రతి సందర్భాన్ని తల్లిదండ్రులతో పంచు కోవాలని వారన్నారు. ప్రభుత్వ పాఠశా లలో మెరుగైన విద్య మరియు మౌలిక సదుపాయాలు ఉన్నాయని వారన్నారు. ఈ సందర్భంగా వారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేందర్, సంజీవయ్య, మల్లికార్జున్, విద్యా దేవి, అరుణ, రజిని, సావిత్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ కళాశాలలో ఫీజుల దోపిడి అరికట్టాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 24 :** తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్ కళాశాలలో అధిక ఫీజులు వసూళ్లు, బుక్స్, నీట్, ఐఐటీ, జేఈఈ మెయిన్స్ పేరిట చేస్తున్న దోపిడీలను నిరసిస్తూ జగిత్యాల జిల్లా డిఐఈవో కార్యాలయం లో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఇంటర్ కళాశాలలో ఫీజుల దోపిడి అరికట్టాలని,బుక్స్, యూనిఫాం, మెటీరియల్స్, కనీసం ఫీజుల బోర్డు కూడా లేవని,ఇష్టానుసారంగా వ్యవ హరిస్తూ విద్య వ్యాపారం చేస్తున్నారు అధికారులు స్పందించి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పట్టణ సమితి సభ్యులు రామ్ చంద్ర,సంజయ్,కార్తీక్ విఘ్నేష్ శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా కోటగిరి వెంకటస్వామి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (24) :** టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్ మరియు సమాచార హక్కు విభాగం కమిటి రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఇబ్రహీంపట్నం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు,సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకటస్వామి ని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని కమిటీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అందచేశారు. ఈసందర్భంగా నియమకం సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు , మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం, నిజామాబాద్ పార్లమెంట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్, జగిత్యాల జిల్లా లీగల్ సెల్ ఇంచార్జ్ సలీమ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్.ఎస్.కే సమాజ్ అధ్యక్ష కార్యదర్శులుగా దొండి నందలాల్,శికారి గోపి కృష్ణ ఏకగ్రీవ ఎన్నిక



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్,24 :** కోరుట్ల పట్టణ సోమవంశ సహసర్జన క్షత్రియ సమాజ్ పట్టణ అధ్యక్షుడిగా దొండి నందనాల్,ప్రధాన కార్యదర్శిగా శికారి గోపి కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం ఎస్.ఎస్.కే భవన్ లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలో అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి కి పోటిగా ఎవరులేనందున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధోండి నందులాల్,ప్రధన కార్యదర్శి గా శికారిగోపి కృష్ణ, కోశాధికారిగా జమామ్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్,నూతనంగా ఎన్నికైన వారికి మాజీ అధ్యక్షుడు గంటేడి ప్రభాకర్,శికారి విజయ్,గంటేడి శ్రీనివాస్, జమాన్ జ్యోతి శ్రీనివాస్, బచ్చువాల సంజీవ్, బాదం పురుషోత్తం,చావ్ల లక్ష్మి నారాయణ, బచ్చుల కిషాన్,గంగామోహాన్ లు అభినందనలు తెలిపారు.

## ఇజ్రాయిల్ నుంచి మృతదేహం తెప్పించాలని వినతి

**-స్పందించిన ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూన్ 24 :** ఇటీవలే ఇజ్రాయిల్ దేశంలో మృతి చెందిన జగిత్యాల పట్టణం మార్కెట్ ప్రాంతానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) మృతదేహాన్ని త్వరగా ఇండియాకు తెప్పించాలని మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ మంగళవారం హైదరాబాద్ ప్రజాభవన్ లోని ప్రవాసీ ప్రజావాణి లో సీనియర్ ఐఏఎస్ అధికారిణి దివ్యా దేవరాజన్ కు వినతిపత్రం సమర్పించారు. ఆయన వెంట తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి ఉన్నారు. వెంటనే స్పందించిన దివ్యా దేవరాజన్ రాష్ట్ర ప్రభుత్వ జీఏడీ ఎన్నారై విభాగం ఐఏఎస్ అధికారి సిహెచ్ శివ లింగయ్య తో మాట్లాడారు. ఇజ్రాయిల్ రాజధాని టెల్ అవీవ్ లోని ఇండియన్ ఎంబసీతో, ఢిల్లీ లోని విదేశాంగ శాఖతో సమన్వయము చేసి త్వరగా మృతదేహాన్ని తెప్పించాలని సూచించారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 24 :** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు.గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆరోగ్య ఉప కేంద్రాల వారిగా పలు రికార్డులను పరిశీలిం చారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించడంతోపాటు రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సర్వేలో జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు మందులు అందజేయాలని సూచించారు. ఎన్.హెచ్.ఎం.డిపిఓ రవీందర్, వైద్యాధికారీ శ్రీకాంత్,సహాయ మలేరియా అధికారి అయిల సత్యనారాయణ, శ్రీదర్, సూపర్వైజర్లు మురళీ,శ్యామ్ శ్రీనివాస్, నరేందర్. సత్యనారాయణ, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# టియుడబ్ల్యూజె మహాసభ సన్నాహక సమావేశం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 24 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజె (ఐజెయూ) జగిత్యాల జిల్లా శాఖకు సంబంధించిన మహాసభ సమావేశం బుధవారం ప్రెస్ క్లబ్ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల వరంగల్ ఈనాడు జిల్లా ప్రతినిధి దత్తు రెడ్డి ఆకస్మికంగా మృతి చెందడంతో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం టియూడబ్ల్యూజే మూడవ మహాసభ సన్నాహక సమావేశం జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించగా, ఎన్నికలనిర్వహణ అంశంపై రాష్ట్ర జిల్లా నాయకులు, సీనియర్ పాత్రికేయులు సూచనల మేరకు జులై 9న జరగబోయే మహాసభ నిర్వహణ ఏర్పాట్ల కొరకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెసురేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, జిల్లా కార్యదర్శి ఎ.ప్రదీప్ కుమార్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు ముందుండాలి

**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 24 :**

డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు ముందుండాలని ధర్మపురి సీఐ ఏ.రాం నరసింహా రెడ్డి అన్నారు.జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ ఏ.రాంనరసింహ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీధర్ రెడ్డి, ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, పోలీస్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమంలో.. రాజీ లేదు..

**-రైతాంగానికి అండగా నాడు వైఎస్... నేడు రేవంత్ రెడ్డి**

**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 24 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంలో రాజీ లేకుండా రైతంగానికి అండగా ఉన్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద సకాలంలో రైతు భరోసా విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులు, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం, టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాల మధ్య కూడా రైతు సంక్షేమంలో రాజీ లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. గత ఏడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 67.01 లక్షల మంది రైతులకు రూ.8,284.66 కోట్లు నిధులు ఆయా రైతు ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. సన్న వడ్లకు 500 బోనస్, రుణమాఫీ, ఉచిత విద్యుత్తు,మార్క్ ఫెడ్ ద్వారా పంట సేకరణ వంటి చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రాజ్యాన్ని నిర్మిస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిన ప్రతిపక్షాలు దురుద్దేశంతో విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతులు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు ఎద్దండి భూమారెడ్డి,తంగేళ్ల రమేష్, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,కోడిపెల్లి ఆంజనేయులు, సింగని రమేష్,రాము, పరాచ శంకర్, కడకుంట్ల నరేష్,మండ రమేష్,రాకేష్ నాయక్,తలారి రాజేష్,మురళి,భూమా గౌడ్, రాజారెడ్డి,కిరణ్, సాగర్,రాజేష్, సంతోష్, రాజేందర్, రవీందర్, రాజశేఖర్,నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ అడ్వాయిజరి సమావేశానికి హాజరైన జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూన్ 24 :** హైదరాబాద్‌లోని గాంధీ భవన్ లో టీపీసీసీ అడ్వైజరి కమిటీ సమావేశం పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కార్యదర్శి విశ్వనాథన్, సభ్యులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి,గీతారెడ్డి,మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,గడ్డంవివేక్ వెంకటస్వామి, దామోదర్ రాజానర్సింహ,సీతక్క,వంశీ కృష్ణ,అజహారుద్దిన్ పాల్గొన్నారు.

## పాత్రికేయులకు బీమా పాలసీలు అందజేత



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 24 :** మల్లాపూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు డా. రఘు, మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులకు పోస్టల్ బీమా పథకాన్ని మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా మండలంలోని పలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సుమారు 30 మంది సభ్యులకు బీమా పథకాన్ని చేయించారు.ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## దరఖాస్తుల స్వీకరణ

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 24 :** మండలంలోని పెద్దపూర్ క్యాంప్ గురుకుల పాఠశాలల్లో 6,7,8 వ తరగతులలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు.అర్హులైన విద్యార్థులు 25వ తేదీ నుంచి జూలై 1 వరకు తమ దరఖాస్తులను సమర్పించాలని విభాగాల వారిగా ఖాళీలు మెరిట్ జాబితా ఆధారంగా భర్తీ చేయగా పరీక్ష జూలై 2న ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు పెద్దపూర్ క్యాంప్ గురుకుల పాఠశాలలో ఉంటుందని ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు




**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 24 :** మండలంలోని వెల్లుల శ్రీ ఎల్లమ్మ దేవాలయ హుండీ లెక్కింపును దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిపినట్లు కార్యనిర్వహణ అధికారి కాంత రెడ్డీ పేర్కొన్నారు.మంగళవారం జాతర అనంతరం హుండీ లెక్కింపులో భాగంగా దేవాదాయశాఖ జిల్లా పరిశీలకులు ఎం.రాజమొగిలి పర్యవేక్షణలో వివిధ సేవా టిక్కెట్లు,అమ్మవారి హుండీ ద్వారా మొత్తం రూ 50,506 రాగా మిశ్రమ వెండి నాలుగు గ్రాములు వచ్చినట్లు తెలిపారు.అమ్మవారికి మొక్కులు చెల్లించూసుకోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా భక్తులకు ప్రయాణికులకు ట్రాపిక్ సమస్యలు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పట్టణ పోలీసు శాఖ పర్యవేక్షణ చేసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కే.కాంత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ,మేత గంగవ్వ,నర్సవ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 24 :** ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా స్కీం ద్వారా రైతులకు వారి ఖాతాలలో డబ్బులు జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ-రైతు నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకు న్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్టీసి డిపో ముందు గల, రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.



అనంతరం ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుని, పటాకులు పేల్చారు. అనంతరం పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణం, మండలంలో మొత్తం 18వేల 72 మంది రైతులకు గానూ, 17కోట్ల 60లక్షల 97వేల 828 రూపాయలు రైతుల ఖాతాల్లో,రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినట్లు వారు తెలిపారు.రుణ మాఫీ, సన్నవడ్లకు బోనస్ చెల్లించడంతో, రైతులు సంతోషం గా ఉన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు కొమ్ముల సంతోష్ రెడ్డి, మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ లింగారెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు జెట్టి లక్ష్మణ్,సేవ దళ్ అధ్యక్షులు నాయిని సురేష్,ఎన్ ఎస్ యూఐ నాయకులు విజయ్,బొల్లం శివ,రైతు నాయకులు తుమ్మల లింగారెడ్డి,భూమారెడ్డి, రాజారెడ్డి, మహేందర్ జాకీర్, రాజగోపాల్,శంకర్ రమేష్ ,సూరి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 24 :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఒకటైన రైతు భరోసా పథకంలో రైతులందరికీ నేరుగా వారి అకౌంట్లో 12వేల రూపాయలను రైతు ఖాతాలో జమ చేయడంతో రైతు కళ్ళల్లో ఆనందం నెలకొందని,రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ధర్మపురి మండల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ



శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎస్సి,ఎస్టి,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. నాయకులు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన రైతు ఖాతాలో రైతు భరోసా జమ కావడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, నాయకులు చిలుముల లక్ష్మణ్,సిపతి సత్యనారాయణ, రఫియోద్దీన్, సుముక్, ఓజ్జల లక్ష్మణ్,అసెట్టి శ్రీనివాస్, ఎదుల పురం మహేందర్, బొల్లారపు పోచయ్య, బొంది లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజలందరు పోరాడాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 24 :** ప్రజలందరూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాం నారసింహా రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆరేపల్లి జెపిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల తో కలసి గ్రామంలో చెట్లను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు.ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు.ముఖ్యంగా ప్రస్తుత సమాజం మాదకద్రవ్యాల బారినపడి ముఖ్యంగా యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మాదక ద్రవ్యాల వల్ల కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వివరించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న విద్యార్థులు డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఫోటో పాయింట్ వద్ద ఫోటోలు దిగి క్యూఆర్ కోడ్‌తో యాంటీ



డ్రగ్ సోల్జర్ సర్టిఫికెట్ను పొంది దానికి అనుగుణంగా ప్రవర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్, మండల వెటర్నరీ వైద్యులు వేణు గోపాల్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూన్ 24 :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం ధ్యేయంగా పని చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మంగళ వారం కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామంలో పర్యటించారు. ఈ



సందర్భంగా గ్రామానికి చెందిన పొన్నం హన్మంతు, నాచుపల్లి గ్రామానికి చెందిన బొడ్డేలి నాయకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికి రైతు భీమా పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే ప్రమాద భీమా సహాయం రూ. 5లక్షల ప్రొసీడింగ్ పేపర్లను అందించారు.అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 22 చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు , నాయకులు గడ్డం జీవన్ రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, అజయ్ గౌడ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం,మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం



**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 24 :** తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా మంగళవారం వెల్గటూర్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచులు మురళి గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ జిల్లాయూత్ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు, మండల యూత్ అధ్యక్షులు రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, లింగయ్య, శ్రీనివాస్, హరీష్, చంద్రమౌళి, శ్రీనివాస్, నాయకులు సత్యం, తిరుపతి, భూమయ్య, శ్రీధర్, లక్ష్మణ్, శశి, భూమయ్య,రవి, యాదగిరి, వెంకట స్వామి, ప్రసాద్, సురేష్, తిరుపతి రెడ్డి,రాకేష్, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోరపల్లిలో ఉచిత వైద్య శిబిరం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 24 :** కరీంనగర్. మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామ పద్మశాలి కులస్తుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని పద్మశాలి సంఘం నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేపట్టి రోగనిర్దారణ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తుల తో పాటు మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గణేష్ ,కోశాధికారి గంగాధర్, సురేష్. మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, గూడూరి మహేష్ పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో రైతు భరోసా సంబరాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్ జూన్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రోజుల్లో తొమ్మిదివేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో జామచేసిన సందర్భంగా కృతజ్ఞతగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకు న్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందరు రెడ్డి,వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచులు మురళి గౌడ్,జగదీశ్వర్ రెడ్డి మాజీ జిల్లాయూత్ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు, మండల యూత్ అధ్యక్షులు రమేష్ డైరెక్టర్ లింగయ్య, శ్రీనివాస్, హరీష్, ప్రవీణ్ ,చంద్రమౌళి, శ్రీనివాస్, సత్యం,తిరుపతి, భూమయ్య, శ్రీధర్,లక్ష్మణ్,శశి భూమయ్య, రవి,యాదగిరి వెంకట స్వామి, ప్రసాద్,సురేష్ తిరుపతిరెడ్డి,రాకేష్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలి

**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 24 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్ అన్నారు. మంగళవారం మెట్ పల్లి పట్టణంలో స్థానిక సంస్థలు ఎన్నికలపై నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కోరుట్ల నియోజక వర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ముందుండి అత్యధిక స్థానాలు కైవసం చేసుకునే దిశగా అడుగులు వేయాలని తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి కీలకమని,



పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు పోటీ చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సంప్రదింపులు జరిపి, యువజన కాంగ్రెస్ నాయకులను సర్పంచులుగా ఎంపీటీసీలుగా కౌన్సిలర్లుగా గెలిపించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌కి సముచిత స్థానం కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అమ్ముల రాహుల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కటకం చంద్రశేఖర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కొడిమి యాల దీపక్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్ మెట్పల్లి మండల అధ్యక్షుడు పుల్లూరివెంకటేష్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్ మల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు బల్సాని ప్రణయ్ మండలాల ప్రధాన కార్యదర్శి కార్యదర్శి ఆల్ గొట్ సాయికుమార్ సాయికుమార్ అబ్బ రాహుల్ కుంటాలవికాస్ మిట్టపల్లి భూమేష్ అఖిల్ సాయినాథ్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు ముందుండాలి

**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూన్ 24 :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు ముందుండాలని మల్యాల సీఐ నీలం రవి అన్నారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్యాల సిఐ నీలం రవి, స్థానిక ఎస్ఐ సౌడం సందీప్, విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ పోస్టరును ఆవిష్కరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు ముందుంటూ తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908 తెలిపాలని పేర్కొన్నారు. కొడిమ్యాల ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు లోనుకావద్దన్నారు. తమ విలువైన సమయాన్ని చదువుపై, క్రీడలపై పెట్టాలని సూచించారు. ఈ




కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి, కళాశాల ఆంటీ డ్రగ్స్ కమిటీసభ్యులు సిహెచ్. నర్సయ్య, బి. భాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉనికి కోసం ఎంఐఎంపై రవీందర్ సింగ్ విమర్శలు

**-రవీందర్ సింగ్ ఎంఐఎంపై చేసిన ఆరోపణలను ఖండించిన ఎంఐఎం నాయకులు**

**చురకలు విలేకరి, కరీంనగర్, జూన్ 24 :** మొన్నటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇంచుమించు కేవలం 2వేల పైచిలుకు ఓట్లతో 6వ స్థానానికి పరిమితమై, బిఆర్ఎస్ పెద్దల దృష్టిలో విశ్వసనీయతను కోల్పోయి, తీవ్ర ఒత్తిడికి లోనైన కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్, తిరిగి బీఆర్ఎస్ పార్టీలో ఉనికి కోసం చేస్తున్న ప్రాకులాటలో భాగంగా, కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయితీసిన మాదిరిగా, ఉన్నట్టుండి ఎంఐఎం పార్టీపై కంటగింపు తనంతో తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ పై అవాకులు చవాకులు పేల్చడం సిగ్గుచేటని ఎంఐఎం పార్టీ సీనియర్ నాయకులు అన్నేమల్ల సురేశ్, తాంద్ర శంకర్ బాబు, ఎండి. సాజిద్ లు అన్నారు. మంగళవారం ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంఐఎం నేత సురేశ్, మాజీ మేయర్ రవీందర్ సింగ్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా




ఉన్న తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ అభివృద్ధి పనుల దృష్ట్యా, పలు రాజకీయ, సామాజిక అంశాలపై, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్‌ను ఎన్నోసార్లు కలుస్తారని, ఇటువంటి అంశాలను కరీంనగర్‌కు జోడించి, అందులో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డీలిమిటేషన్ అంశాన్ని రవీందర్ సింగ్ ప్రెస్‌మీట్‌లో ప్రస్తావిస్తూ మంత్రి పొన్నం వద్ద రెండు గంటలు ఓవైసీ కూర్చొని ఎంఐఎం పార్టీ డివిజన్లను, అనుకూలంగా మార్చారని చేసిన ఆరోపణలు శుద్ధ అబద్ధమని చెప్పారు. అన్ని పార్టీల కార్పొరేటర్ల వలె, తమ పార్టీ మాజీ కార్పొరేటర్లు సైతం అభ్యంతరాలు వ్యక్తం చేశారన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, సీడీఎంఏల పరిధిలోనిదని, రాజకీయ నాయకుల జోక్యం ఇందులో ప్రస్తుతం ఉందనుకుంటే, గతంలో డివిజన్లలో చేసిన మార్పులు చేర్పులు కూడా అప్పుడున్న, మీబీఆర్ఎస్ ప్రభుత్వ పలుకుబడితోనే అనుకూలంగా చేసుకున్నట్లు సింగ్ ఒప్పుకున్నట్లేనా అని ప్రశ్నించారు. ప్రతి ప్రెస్‌మీట్‌లో ఆడియో వీడియో ఫోటోలను ఆధారాలతో యుక్తంగా చూపించేసింగ్, ఓవైసీ, పొన్నంను కలిసిన ఆధారాలను ఎందుకు చూపించలేకపోయారని, దీనికి రవీందర్ సింగ్ ముక్కు నేలకు రాస్తారా అని ప్రశ్నించారు. గడచిన 10సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీతో ఫ్రెండ్లీగా ఉన్న ఎంఐఎం, తమ రాజకీయ అవసరాల దృష్ట్యా బిజెపిని వ్యతిరేకించే సెక్యులర్ పార్టీలతో మిత్ర బంధాన్ని కొనసాగిస్తుందని, ప్రస్తుతం అదే పంథాను కాంగ్రెస్ తోనూ, తమ అధిష్టానం కొనసాగిస్తుందని వెల్లడించారు. బిఆర్ఎస్‌లో ఉంటూ నీలా మరికొందరు చేసిన కుట్రలకు బలికాకుండా గంగులను కరీంనగర్ లో ఎంఐఎం పార్టీ సమిష్టి కృషితో గెలిపించిదన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక తొట్టి గ్యాంగ్ ను ఏర్పాటు చేసి గంగులకు వ్యతిరేకంగా చౌరస్తాల వద్ద, పాన్ టేలాలు, హెూటల్‌ల వద్ద అసత్య ప్రచారం చేయించిన అంశం నగర ప్రజలు మరిచిపోలేదన్నారు. సింగ్ మేయర్ గా ఉన్న సమయంలో గీతా భవన్ తెలంగాణ చౌక్ జాతీయ జెండా నుంచి మొదలుకొని రాజీవ్ చౌక్ లో ఓ స్వీట్ హౌస్ బిల్డింగ్ ఒక్క ఇంచు సైతం స్టేట్ బ్యాంక్ కాకుండా నిర్మాణం చేయించడంలో ముడుపులు చేతులు మారాయి అనే ఆరోపణలు వాస్తవం కాదా, స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ల వద్ద నుండి ఆమ్యామ్యాలు వసూలు చేసింది నిజం కాదా వారు ఇవ్వకపోతే ఆర్టీఐ ద్వారా పనులు ఆపి అభివృద్ధిని అడ్డుకుంటూ, అనంతరం మేయర్ సునీల్‌రావు హయాంలో స్మార్ట్ సిటీ పనులు నిలువరించడానికి కోర్టుల్లో కేసులు వేయడం, ఫిర్యాదులు చేయడం, వంటివి సింగ్‌కు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. నాడు ఎంపీగా ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ అలుపెరగని కృషితో స్మార్ట్ సిటీ తీసుకురాకుంటే, 2014, 2020 రెండు పాలక వర్గాలు అభివృద్ధి చేశామనే ఆనవాళ్లు చెప్పుకోవడానికి మిగలక పోయమన్నారు.

# మెట్‌పల్లిలో రైతు భరోసా విజయోత్సవాలు



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి , జూన్ 24 :** మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామంలోని రైతువేదికలో మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో మెట్పల్లి ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ రైతులతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటకు అనుగుణంగా 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి రమేష్, ఏవో దీపిక, ఏఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్, నాయకులు ఖుతుబోద్దీన్ పాష, కోరె రాజ్కుమార్, రైతులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే చెల్లింది



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి , జూన్ 24 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని టి పి సి సి రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రైతు భరోసాను అందించి రైతులకు అండగా నిలిచారని ఈ ప్రభుత్వం రైతుల పట్ల నిరంతరం అన్ని విధాల కృషి చేస్తుందని అన్నారు. గత కొన్ని రోజులకు రైతులకు రుణమాఫీని అందించి తక్కువ కాలంలోనే రైతు భరోసా అందించడం రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని తెలిసేలా చేస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీల క్షేమన్నారు.

# బొప్పాపూర్‌లో హైస్కూల్, ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన డిఇవో



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 24 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ హైస్కూల్‌ను ప్రాథమిక పాఠశాలను కోరుట్ల పేట ప్రభుత్వ పాఠశాలను మంగళవారం డిఇవో వినోద్ కుమార్ పరిశీలించారు. ఎల్లారెడ్డి పేట హైస్కూల్‌లో మధ్యాహ్నబోజనాన్ని డిఇవో పరిశీలించారు. తాను చిన్నప్పుడు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామానికి చెందిన చొప్పదండి ఎంఎల్యే మేడిపల్లి సత్యం ఆయా పాఠశాలలను పరిశీలించి సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్‌ఝాతో సంబంధిత విద్య శాఖ అధికారులతో మాట్లాడారు. ఇందులో భాగంగా కోరుట్లపేట, బొప్పాపూర్ పాఠశాలలను కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో ప్రత్యేక దృష్టి పెట్టి మంగళవారం పరిశీలించారు. బొప్పాపూర్ ఉన్నత పాఠశాల గురించి హెచ్ ఎం మధు మాలతీ రెండు అదనపు తరగతి గదులు మధ్యాహ్న భోజనానికి వంట గది, అటెండర్ కావాలని డీఈఓ కు వివరించారు. అదేవిధంగా డిఈఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వెళ్లి గదులను పరిశీలించారు. అనంతరం మండల ఎంఈఓ కృష్ణహరి పాఠశాల ఉపాధ్యాయులు కలిసి డీఈఓను శాలువాతో ఘనంగా సన్మానించారు. అక్కడ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు, అనంతరం కోరుట్లపేట ప్రభుత్వ పాఠశాలను డిఇవో పరిశీలించారు, అనంతరం ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డిఏ సందేశం ఇచ్చారు అక్కడ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మనోహర చారి పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన నిర్వహాకులు ఉన్నారు.

# అడిషనల్ ఎస్పి ఇంటెలిజెన్స్ గౌస్ బాబాకు సన్మానం

**చురకలు విలేఖరి,హుజురాబాద్, జూన్, 24 :** కరీంనగర్ జిల్లాలో మహమ్మద్ గౌస్ బాబా ఎస్సై స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయికి ప్రమోషన్లు పొంది కరీంనగర్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఎస్సై సీఐ ఏ సి పి స్థాయి నుండి కరీంనగర్ జిల్లాకు ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందిన మహమ్మద్ గౌస్ బాబాకు తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అడిషనల్ ఎస్పీ ప్రమోషన్ పొందిన మహమ్మద్ గౌస్ బాబాకు కలిసిన సందర్భంగా పూలతో పాటు శాలువా కప్పి సన్మానించి మహమ్మద్ గౌస్ బాబాకు శుభాకాంక్షలు తెలియజేసిన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో



ఎస్సై స్థాయి నుండి అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్లు పొందిన మహమ్మద్ గౌస్ బాబా నీతి నిజాయితీ తో ఎంతో మంచి పేరు గుర్తింపు పొందిన అధికారి మహమ్మద్ గౌస్ బాబా పోలీస్ శాఖలో పని చేస్తూ తను పనిచేసిన ప్రాంతాలలో ఎంతో మందికి న్యాయం చేశారు అక్కడ పనిచేసిన ప్రాంతాలలో ప్రజలు ఎంతో గౌరవం పొందిన వ్యక్తి మహమ్మద్ గౌస్ బాబా తన విధి నిర్వహణలో ఎంతో మంచి పట్టుదల ఉన్న వ్యక్తి కిందిస్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి ఉద్యోగులకు ఎంతో మంచి మర్యాద గౌరవం ఇచ్చి వారి ద్వారా గౌరవం పొందిన వ్యక్తుల లో ఒక మహమ్మద్ గౌస్ బాబా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మంథని ప్రాంతంలో హుజురాబాద్ ప్రాంతంలో జగిత్యాల్ ప్రాంతంలో మంచిర్యాలలో ఎసిపిగా పనిచేసే అక్కడి నుండి మళ్ళీ మెట్టుపల్లి ఏసిపిగా పనిచేసినప్పుడు కూడా అక్కడి ప్రజలు ఇప్పటివరకు మహమ్మద్ గౌస్ బాబాను గుర్తిస్తారు ఇంత మంచి అధికారి ఇక్కడ పనిచేసి బదిలీ అవ్వటం చాలా బాధాకరమని ప్రజలు చెప్పుకుంటూ ఉంటారు పేద ప్రజలలో అయిన పని చేసిన ప్రాంతాల లో అక్కడి ప్రజలు ఇప్పటివరకు మొహమ్మద్ గౌస్ బాబాను గుర్తిస్తుంటారు ఈరోజు ఎస్సై స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ ఇంటెలి జెన్స్ అడిషనల్ ఎస్పీగా ప్రమోషన్ పొందినారు అంటే ఎంతో సంతోషమని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సి.పి గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 24 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ గారు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి మరియు ఇన్స్పెక్టర్ నిరంజన్ పూల మొక్కను అందించి కమీషనర్‌కు స్వాగతం పలికారు.అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం స్వీకరించారు.పోలీస్ స్టేషన్ హాజరు ఉన్న సిబ్బంది పరేడ్‌ను పర్యవేక్షించి, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, కేటాయించబడిన రెయిన్‌జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన మరియు రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను పోలీస్ కమీషనర్ ప్రారంభించారు.ఈ కెమెరాలన్నీ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించబడి, 24 గంటలపాటు రికార్డు అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని చోట్ల సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతామని జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ వెల్లడించినట్లు కమీషనర్ తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఇన్స్పెక్టర్ రామకృష్ణను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి,వారికి కేటాయించిన విధులు,రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ (CCTNS)లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్లజారీ,టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీవార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి,వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు.ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు.వాటికి గల కారణాలను తెలుసుకొని,త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రామడుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్-సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు.నూతనం గా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.నిజాయితీ,క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు .రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణలతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భరోసాతో రైతు ముఖాల్లో ఆనందం

**చురకలు ప్రతినిధి ఎన్నారెడ్డిపేట జూన్ 24 :** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసాలో 9 వేల కోట్లు రూపాయలు రైతుల ఖాతాల్లో వేయడంతో ఆనందం వ్యక్తం చేశారు ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం రైతులను బాగు చేయడమో అని అన్నార ఇప్పటికే రైతుల ఖాతాల్లో రైతు భరోసా క్రింద ఎకరానికి 6 వేలు చొప్పున వేయడం జరిగిందన్నారు ముందుగా రైతు రుణమాఫీని కూడా 2లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని అన్నారు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు దేశంలో ఎ రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం ప్రత్యేకంగా ప్రణాళికలను ఏర్పరిచి వారిని బాగుపరచడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం అన్నారు పేద ప్రజల కోసం సన్న బియ్యం ఇవ్వడంతో పాటు మహిళలను కోటీశ్వరులను చేయాలని దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకె ళ్లడం జరుగుతుం దన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్



కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కార్యదర్శులు లింగం గౌడ్ డైరెక్టర్లు చెట్పల్లి బాలయ్య మండే శ్రీనివాస్ లక్ష్మారెడ్డి నారాయణరెడ్డి సూడిద రాజేందర్ గంట చిన్న లక్ష్మి నాయకులు నంది కిషన్ తదితరు పాల్గొన్నారు.

# పెంచిన స్టూడెంట్ పాస్ ధరలను తగ్గించాలి



**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**

**చురకలు విలేకరి, కోరుట్ల,జూన్ 24 :** పెంచిన స్టూడెంట్ పాస్ ధరలను తగ్గించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు.కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ అధికారులతో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్కూల్, కాలేజ్ కి సమయానికి వెళ్లేలా అధికారులు వారికీ బస్ సౌకర్యం కల్పించాలని, పక్క ప్రణాళికతో ఉండి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కోరారు.నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోకి బస్సులు కావాలని, మరిన్ని రిక్వెస్ట్ స్టాప్ లు కావాలని అధికారులను కోరారు.పెంచిన స్టూడెంట్ పాస్ ధరలు తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆర్.ఏం రాజు,డివిఏం భూపతి రెడ్డి, కోరుట్ల డీఎం ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియామక పత్రం అందుకున్న శీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 24 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు నియామక పత్రాన్ని అందుకున్నారు.టీపీసీసీ నూతన కార్యవర్గం నియామకం తర్వాత గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో గాంధీ భవన్ లో జరిగిన మొట్ట మొదటి కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బావ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందచేశారు.ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులతో రాష్ట్రస్థాయి వ్యూహాలు, పార్టీ బలోపేతంపై చర్చించడమైంది.ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , కేబినెట్ మంత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదాధికారులకు శిక్షణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 24 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)-కావేరి మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక అధ్యక్షతన అన్ని గ్రామ సంఘాలలో నూతనంగా ఎన్నికైన పదాదికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణలో అధ్యక్షుల,కార్యదర్శుల, కోశాధికారుల విధులు బాధ్యతల మరియు విఓ లో పాటించావాల్సిన ఆర్థిక లావాదేవీల గురించి సెర్ప్ నుండి వచ్చిన సిఆర్పీలు స్రవంతి,కవిత లు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక,కోశాధికారి భార్గవి,ఎపియం మల్లేశం, సీసీలు,నాయక్,దేవేందర్,నాగరాజు,సుధాకర్, రమణ,యం.పద్మ,బి. పద్మ,కె.పద్మ,అకౌంటెంట్ రమ పాల్గొన్నారు.